క్లుప్తంగా

ఇంజనీరింగ్ కాలేజీ తనిఖీ

ప్రొద్దుటూరు : వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజి ఆఫ్ యోగివేమన యూనివర్సిటీని బుధవారం వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. కళాశాల ప్రాంగణంలో నూతన భవనాలను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులతో ఆయన మాట్లాడారు. ఇంజనీ రింగ్ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య నాగ రాజుతో కళాశాల ప్రగతి గురించి చర్చించారు.

నూతన భవనాల పరిశీలన

బ్రహ్మంగారిమఠం : మండలంలోని తోట్లపల్లె దగ్గర రూ.21 కోట్లతో నూతనంగా నిర్మించిన మహాగురుకుల భవనాలను బుధవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పరిశీలించారు. ఈనెల 26న ఈ భవనాలను ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారం భిస్తారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.రా మగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, పార్టీ కన్వీనర్ మేకల రత్నకుమార్‌యాదవ్, సర్పంచ్ రాయపురెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

నూతన నియామకం

ప్రొద్దుటూరు : ఏపీ ఎమ్మార్పీఎస్ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సాకే నారాయణ స్వామిని నియమించినట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మ లదిన్నె సుధాకర్ తెలిపారు. అలాగే రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా దాసరిగాళ్ల రాజే శ్వరిని నియమించామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు ఆదేశాల మేరకు వీరి నియామకం జరిగిందన్నారు.

దుస్తుల పంపిణీ

బద్వేలు అర్బన్ : పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ ఆధ్వర్యంలో బుధ వారం పట్టణంలోని ఫాతిమా చర్చి, సెయింట్ ఆంటోనీస్ చర్చిల విచారణలలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 322 మంది వృద్ధు లకు క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని దుస్తులు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధి ఎల్.ప్రసాద్‌రెడ్డి దుస్తులను అం దజేశారు. కార్యక్రమంలో రెవ. విజయరావు, రెవ. ఆరోగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ప్రొద్దుటూరు : ప్రభుత్వం మున్సిపల్ ఉపా ధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు తెలిపారు. స్థానిక నడింపల్లె మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై జరిగిన సదస్సుకు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డీవీ రవీంద్రుడు, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, ఎం .గంగన్న, గౌరవాధ్యక్షుడు కె.కొండయ్య తదిత రులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయండి

మైదుకూరు : విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయినా పరిష్కరించకపోతే విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్)లో లిఖిత పూర్వకంగా కానీ, ఆన్‌లైన్ ద్వారా కానీ ఫిర్యాదు చేయాలని వేదిక చైర్‌పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయమూ ర్తి తెలిపారు. బుధవారం మైదుకూరు విద్యుత్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక విద్యుత్ అదాలత్‌లో ఆయన పాల్గొని మాట్లా డారు. విద్యుత్ అదాలత్‌లో మైదుకూరు, ఖాజీపేట, బ్రహ్మంగారిమఠం మండలాలకు చెందిన పలువురు రైతులు తమ సమస్యలపై ఫిర్యాదు చేశారు. వాటిపై సీజీఆర్ఎఫ్ చైర్‌పర్స న్, సభ్యులు స్పందిస్తూ, వెంటనే ఆ సమస్య లను పరిష్కరించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

నేడు జగనన్న కాలనీలో గృహ ప్రవేశాలు

ప్రొద్దుటూరు : సీఎం వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం ప్రొద్దుటూరు మండలంలోని జగనన్న కాలనీలో గృహ ప్రవే శాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. మీనా పురం సోములవారిపల్లె, బొల్లవరం జగనన్న కాలనీల్లో దాదాపు 20వేల గృహాలు నిర్మిస్తు న్నారు. విడతల వారిగా ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయితే సీఎం జగన్ జన్మ దినం సందర్భంగా జగనన్న కాలనీల్లో పేద లకు గృహ ప్రవేశాలు కల్పించాలని ఎమ్మెల్యే రాచమల్లు నెల రోజుల క్రితం జరిగిన సమావే శంలో నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రకారం కాలనీల్లో త్వరితగతిన ఇళ్లు నిర్మించారు. ఎమ్మెల్యే వీటిని ప్రారంభించనున్నారు.



మేలు చేసి ఉంటేనే ఓటు వేయండి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


ప్రొద్దుటూరు : వలంటీర్లతో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


రాజుపాళెం : రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మీకు, మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్ర సాదరెడ్డి తెలిపారు. స్థానిక 3వ వార్డులో ఏపీ పీఎస్సీ మెంబర్ నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిల జన్మ దినం పురస్కరించుకుని 3వ వార్డు వలంటీర్ల తోపాటు, సచివాలయ కన్వీనర్లకు రూ.5 వేలు చొప్పున రూ.లక్ష అందించి సన్మానిం చారు. అలాగే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు , ఏపీపీఎస్సీ మెంబర్ నిమ్మకా యల సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. అనం తరం వార్డు ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, వార్డు ఇన్‌చార్జి కృష్ణార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినే టర్ కల్లూరు నాగేంద్రారెడ్డి పాల్గొన్నారు.

వంద మందికి ప్రమాద బీమా పాలసీలు

పట్టణ జేసీఎస్ -1 కన్వీనర్ కాకర్ల నాగ శేషారెడ్డి 36వ వార్డు పరిధిలోని 45వ సచివా లయంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసా దరెడ్డి జన్మదినం సందర్భంగా ప్రమాద బీమా పాలసీ పత్రాలను అందించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ తన మిత్రుడైన కాకర్ల ఇలాం టి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభి నందనీయమన్నారు. సచివాలయ సిబ్బం ది, వలంటీర్లు, కన్వీనర్లు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు కలిపి మొత్తం 100 మందికి నాగ శేషారెడ్డి బీమా పత్రాలను అందించార న్నారు.

ఎమ్మెల్యే పుట్టిన రోజు సంబరాలు

రాజుపాళెం : ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచ మల్లు పుట్టిన రోజు వేడుకలు రాజుపాళెంలో ఘనంగా జరిగాయి. వెల్లాల సంజీవరాయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజ లు చేశారు. ఆలయ చైర్‌పర్సన్ విజయలక్ష్మి , వైఎస్సార్‌సీపీ నాయకుడు బలరామిరెడి స్వాగతం పలికారు. వృద్ధాశ్రమంలో పద్మ శాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయ లక్ష్మి ఆధ్వర్యంలో కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశా రు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకుడు ముడియం గౌతం రెడ్డి ఆధ్వర్యంలో రాజు పాళెం టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారం భించారు. టంగుటూరు వేద పండితులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి జ్ఞాపికను అందిం చారు. జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, దువ్వూరు ఎంపీపీ జయచంద్రారెడ్డి, మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ-2 సుబ్బలక్షుమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, సచివాలయాల కన్వీనర్ శేఖర్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యేకు శుభాకాం క్షలు తెలిపారు. దాదాపు 1000 మందికి గౌతం రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

అన్నదానం

ప్రొద్దుటూరు : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పలువురు బీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు బుధవారం స్థానిక విజయేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేక్ కట్ చేసి వృద్ధులకు పంచి పెట్టారు.

– ప్రొద్దుటూరులోని అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు.



విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

ప్రొద్దుటూరు : విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్ర సాదరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని శ్రీని వాసనగర్‌లో రూ.48 లక్షలతో నిర్మించిన మున్సి పల్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు ప్రారంభించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు కల్చరల్ : ఎమ్మెల్యే రాచమల్లు శివప్ర సాదరెడ్డి శ్రీచౌడేశ్వరి ఆర్ట్స్ అసోసియేషన్ కళా సం స్థ వారు రూపొందించిన నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజారామ్మోహన్‌రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జానపద కళారత్న కం భం పాములేటి, సభ్యులు కొండయ్య పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రొద్దుటూరు క్రైం : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిల పుట్టిన రోజు సందర్భంగా ఏపీ ఫారెస్ట్ డైరెక్టర్ సానపరెడ్డి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే రాచమల్లు కట్ చేశారు. అనం తరం జిల్లా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ప్రొద్దుటూరు : స్థానిక 23వ వార్డులో బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి జన్మదిన వేడుక లను వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వడ్ల దాదాపీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాచమల్లు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భం గా మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వడ్ల ఖలీల్, 22వ వార్డు ఇన్‌చార్జి హిదాయత్, 25వ వార్డు ఇన్‌చార్జి షేక్ నూరి తదితరులు పాల్గొన్నారు.



ప్రతి నిరుపేదకు మెరుగైన వైద్యం సీఎం లక్ష్యం

ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి


ముదుమాలలో నూతన ఆరోగ్యశ్రీ కార్డును అందిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి


బ్రహ్మంగారిమఠం : ప్రతి నిరుపేదకు మంచి వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి రూ. 5లక్షలు పరిమితి నుంచి రూ.25 లక్షలవరకు నూతన ఆరోగ్యశ్రీకార్డులు ఎర్పాటు చేశారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ముదుమాలలో ఎర్పా టుచేసిన ఆరోగ్యశ్రీకార్డుల పంపిణీ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ 2308 రకాల జబ్బులకు వైద్యం అందించేందకు ప్రభుత్వం కృషిచేస్తోంద న్నారు. మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా వైద్యం చేయించుకునే అవకాశం కల్పించింద న్నారు. ఇప్పటికే ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో హెల్త్ క్లినిక్‌లు ఎర్పాటుచేసిందన్నారు. కాబట్టి మళ్లీ సీఎంగా జగనే కావాలన్నారు. కార్య క్రమంలో జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, బద్వేల్ డివిజన్ వైద్యాధికారి మల్లేష్, సింగల్‌విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మేకల రత్నకుమా ర్‌యాదవ్, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, వైద్య సిబ్బం ది, తదితరులు పాల్గొన్నారు.

వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ


కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధ

బి.కోడూరు : ప్రజా వైద్యానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. బుధవారం మండలంలోని తంగేడుపల్లె సచివాలయంలో అర్హులకు ఆరోగ్యశ్రీ కార్డులను ఆమె పంపిణీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కంటిచూపునకు సంబంధించి ప్రభుత్వం అందించిన కంటి అద్దాలను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లా డుతూ రూ.5 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ కార్డు పరిధిని ఏకంగా రూ.25 లక్షలు పెంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం పెద్ద పెద్ద కార్పొరేట్ హాస్పిటల్‌లలో వైద్యం చేసుకునేలా విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. జగన్‌మో హన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని తెలిపారు. వైద్యా ధికారులు వినీత్‌కుమార్‌రాజు, ఉదయ్‌కిరణ్, ఎంపీడీఓ భాస్కర్‌రావు, జెడ్పీటీసీ దావీదు, మండల ఉపాధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పసుపు పంట నిర్వహణలో సమస్యలను అధిగమించాలి

మైదుకూరు : పసుపు పంట విస్తరణలో రైతులు సమస్యలను అధిగమించాలని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ నారం నాయుడు, విస్తరణ సంచాలకులు డాక్టర్ ఇ.కరుణశ్రీ అన్నారు. మండలంలోని వని పెంట కృషి విజ్ఞాన కేంద్రంలో పసుపు యాజ మన్యా పద్ధతులపై రెండు రోజులుగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ సం దర్భంగా కేంద్రంలో పులివెందుల అరటి పరిశో ధనా కేంద్రం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి.సుశీల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సదస్సును నిర్వహించారు. గుంటూరు జిల్లా లామ్ హార్టికల్చర్ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.తనూజ ప్రియ, వనిపెంట కేవీకే అధిపతి, శాస్త్రవేత్త డాక్టర్ ఎం.బాలకృష్ణ, ఉద్యాన శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్, పులివెందుల అరటి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.సునీల్ కుమార్, అనంతరాజుపేట ఉద్యాన పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ డి.శ్రీధర్, డాక్టర్ సందీప్ నాయక్ తదితరులు పసుపు సాగుపై రైతులతో ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిర్వహించారు. సద స్సులో శాస్త్రవేత్తలు బి.నాగేంద్రరెడ్డి, బీఎస్ కాంతి శ్రీ, ఎస్.లావణ్య, రైతు నాయకులు బీపీ ప్రతా ప్‌రెడ్డి, టి.బాలనరసింహారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టు

మైదుకూరు : చదువుతోపాటు విద్యార్థులు తమ పరిజ్ఞానంతో వైజ్ఞానిక రంగంలో కొత్త విషయాలను కనిపెట్టేందుకు దోహదం చేసే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనలో మైదుకూరు జెడ్పీ బాలుర హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ఎస్.రోహన్ కుమార్, డీవీవీ సుధీర్ తయారు చేసిన 'స్మార్ట్ ఇరిగేషన్ సిస్టం' సైన్స్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైంది. మంగళవారం చాపాడు మండలం పల్లవో లులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి ప్రదర్శనలో గ్రూప్ విభాగంలో 'స్మార్ట్ ఇరిగేషన్ సిస్టం'ప్రాజెక్టును న్యాయ నిర్ణేతలు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేశారు. ఈనెల 28, 29 తేదీల్లో కడపలోని సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజిలో జరిగే రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మైదుకూరు విద్యార్థుల ప్రాజెక్టును ప్రదర్శించనున్నారు.

దుస్తులు పంపిణీ

కాశినాయన : హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజకుమార్ బుధవారం రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల, కోడి గుడ్లపాడు ఉన్నత పాఠశాల, వరికుంట్ల పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. 290 మంది విద్యార్థులకు దుస్తు లు పంపిణీ చేశారు. వివేకానంద సేవాశ్ర మంలో వృద్ధులకు దుప్పట్లు ఇచ్చారు.

నేడు సేవా కార్యక్రమాలు

మైదుకూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మ దినం సందర్భంగా గురువారం మైదుకూరులో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 8.30 గంటలకు మైదుకూరులోని జెడ్పీ హైస్కూల్ మైదానంలో రక్తదాన శిబిరం నిర్వహిం చనున్నారు. అన్నదానం చేయనున్నారు.

